www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 30 జనవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

స్వయం ఉపాధితో యువత రాణించాలి


2

## మిస్సింగ్ కేసులలో..
# నిర్లక్ష్యం వద్దు

- కేసుల చేదనకై ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని
- జిన్నారం పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 29 (నినాదం న్యూస్):** మిస్సింగ్ కేసులలో నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పరిశీలించాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్తెలిపారు.సోమవారం జిన్నారం పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ లోని పెండింగ్, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు. చాలా కాలంగా పెండింగ్ లో వున్న కేసులలో ప్రత్యేక చొరవ చూపాలని, మిస్సింగ్ కేసులలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. కేసుల చేదనకై ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, పోలీసు స్టేషన్ పరిధిలో గల కేడీలు, సస్పెక్ట్ ల వివరాలు ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలన్నారు. వర్టికల్ విభాగంలో సిబ్బంది మెరుగైన ప్రతిభ కనబరచాలని, వర్క్ పరంగా మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది యొక్క హెల్త్ కండిషన్స్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాధ పూర్వకంగా నడుచుకోవాలని, ప్రజలలో పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా పోలీసింగ్ ఉండాలని సూచించారు.

## మైనర్లు వాహనాలు నడపడం
# చట్టరీత్య నేరం

ప్రమాదాలు లేని ప్రయాణం కావాలి

ఆర్టీవో వెంకట పుల్లయ్య



**పెనుబల్లి, జనవరి 29( నినాదం న్యూస్) :** వాహనాలను 18 సంవత్సరాల లోపు పిల్లలు నడపడం నేరం అని ఆర్టీవో వెంకట పుల్లయ్య అభిప్రాయపడ్డారు. మైనర్లు వాహనాలతో రోడ్డెక్కితే ...రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు ముప్పేనని .... .ఒక వేళ వాహనాలను మైనర్లు నడిపినట్లైతే వారి తల్లి దండ్రులపైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ససత్తుపల్లి మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. పెనుమల్లి మండల పరిధిలోని ముత్తుగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు అధ్యక్షతన రహదారి భద్రత- అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను తద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోయిన లేదా అంగ వైకల్యం చెందిన ఆయా కుటుంబాలలోని కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిదని.. తెలియజేసారు. రోడ్డు భద్రతా మిగతా2లో

## అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో..
# మహిళల పాత్ర కీలకం

కొలన్ హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 29 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మహిళలు చూపిన పాత్ర ఎంతో కీలకమైందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ గాజులరామారం విన్ ప్యాలస్ లో జరిగిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు సత్యం శ్రీరంగం, జిల్లా లోని ముఖ్య నాయకులతో మిగతా2లో



# ఆదివాసీల సాంప్రదాయ హక్కులను పునరుద్ధరించాలి

- ఏపీలో ఫిబ్రవరి 5 6 తేదీలలో జరుగు జాతీయ సదస్సు
- తెలంగాణ రాష్ట్ర టి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు అజ్మీర నరేష్



**కారేపల్లి, జనవరి 29 (నినాదం న్యూస్):** అడవి భూమి వనరులు, సంస్కృతి విషయాల్లో ఆదివాసీల సాంప్రదాయ హక్కులను పునరుద్ధరించాలని తెలంగాణ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర నరేష్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో నరేష్ నాయక్ మాట్లాడుతూ.. అనాదిగా నిరక్షరాస్యులుగా ఆదివాసీలు ప్రపంచంలో అత్యంత వెనుకపాటు తనానికి గురయ్యారన్నారని అన్నారు. విలువైన అడవులు ఖనిజాలు, వన్యప్రాణులు జీవన వైవిధ్యాలకు ఆదివాసీ ప్రాంతాలే వేదికలుగా ఉన్నాయన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76సం రాలు పూర్తి అయినప్పటికీ రాష్ట్రంలో గిరిజనుల స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయన్నారు. టి ఎస్ ఎఫ్ జాతీయ సదస్సు ఆంధ్రప్రదేశ్ లో ఫిబ్రవరి 5, 6 తేదిలలో కన్వెన్షన్ ఆడిటోరియం అదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు పీడిక రాజన్న దొర, అరకు ఎంపీ గోడ్డేటి మాధవి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు అరకు ఎమ్మెల్యే చిట్టి పలుగున కుమార్, పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు లతోపాటు మరో ఎనిమిది మంది శాసనసభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వివిధ జిల్లాల నుండి భారీ సంఖ్యలో ఆదివాసి విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

# స్వయం ఉపాధితో యువత రాణించాలి

- భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, జనవరి 28 ( నినాదం న్యూస్):** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ అన్నారు, రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని శివాలయం పక్కల ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన ఫామ్ హౌస్ జేపీ కాస్ట్ లీ ను భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో జటావత్ ప్రేమ జవహర్ లాల్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ...నాణ్యమైన అన్ని రకాల వస్తువులు గృహ ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చేందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పెద్దలు అభిమానులు స్థానిక నాయకులు టిక్ లాల్,లాక్ పతి, పాండు, లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి..)




పాటు కలిసి హాజరయ్యారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి హరి హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయంలో మహిళా కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని వారి పాత్ర మరువలేనిదని కొనియాడా. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా కష్టపడి పనిచేసి టిపిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ నియోజకవర్గాలను గెలిపించుకుని ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి గా చేసుకుని దేశంలో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకుని రావడంలో మహిళా సోదరీమణులు విశేష కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ కూడా మహిళా కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన సోదరీమణులకు సముచిత స్థానం కల్పిస్తుందని దానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా నావంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో వీరితోపాటు టిపిసిసి జనరల్ సెక్రటరీ సొంతిరెడ్డి పున్నా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, జిల్లా నాయకులు శ్రావణ్ కుమార్, జేమ్స్ గార్లు మరియు జిల్లా లోని అన్ని బ్లాక్ ,మండల, మున్సిపల్, కార్పొరేషన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్ళు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్య నేరం

(మొదటిపేజీ తరువాయి..)



నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టి వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అదేవిధంగా రోడ్డు మీద ప్రయాణించే తోటి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించే వారు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు తప్పకుండా సీటు బెల్టును పెట్టుకొని విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. అలాగే ముఖ్యంగా సెల్ ఫోన్మా ట్లాడుతూ... మద్యం మత్తు, నిద్ర మత్తులో,అలసటతో..ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాల నడపకూడదన్నారు .ఆ సందర్భంలో మానసిక పరిస్థితి తను నడుపుతున్న వాహనంపై నియంత్రణ కోల్పోయి..రోడ్డు ప్రమాదాలకు కారకుడై తనతో పాటు తోటి రోడ్డు వినియోగ దారుల విలువైన ప్రాణాలను బలిదీస్తున్నారని ..తద్వారా తమ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబ సభ్యులకు తీరని వ్యధని మిగిలిస్తున్నారని..ఆవేదన వ్యక్తం చేశారు. మూల మలుపులు వద్ద వేగం తగ్గించి ,హార్న్ ను ఉపయోగించాలి ,ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేయరాదు. ఓవర్ టేక్ చేయునప్పుడు ,రోడ్డు ఒక వైపు నుండి మరొక వైపుకు దాటు నప్పుడు మిగిలిన వాహనాల వేగాలను గమనిస్తూ .అప్రమత్తంగా ఉండి ప్రమాదాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు,అతివేగంతో వాహనాలు నడుపడం చాలా ప్రమాదం అన్నారు. ఒక వ్యక్తి ప్రమాదం చనిపోతే ఆ కుటుంబానికే కాకుండా దేశానికి మానవ వనరుల రూపంలో ఎంతో నష్టం జరుగుతుందన్నారు.పాదచారులు,సైకిల్స్ తొక్కేవారు. రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారని..అందువలన.రోడ్డు మీద ప్రయాణించే టప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు మాట్లాడుతూ....అన్నిటి కంటే ప్రాణం చాలా విలువైనదని..కనుక అప్రమత్తంగా రోడ్డు మీద. వాహనాలు నడపాలని అన్నారు తదనంతరం రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాదా సీదాగానే సర్వసభ్య సమావేశం...





- గ్రామ పంచాయితీ సర్పంచ్లకు ఘనంగా సన్మానం...

**పెనుబల్లి జనవరి 29( నినాదం న్యూస్):** పెనుబల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మంగళవారంతో సర్పంచుల పదవీకాలం ఉండడంతో ఈ సర్వసభ్య సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రస్తుత సర్పంచులకు చివరి సర్వసభ్య సమావేశంగా ఎంపీపీ, జడ్పిటిసిలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంపీపీ అలేఖ్య వినీల్ మాట్లాడుతూ.. గడిచిన ఐదు సంవత్సరాలలో సర్పంచులు తమ తమ గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలను కొనియాడారు. అలాగే జడ్పీటిసి చక్కిలాల మోహన్ రావు మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధికి సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. అభివృద్ధిలో భాగంగా చేసిన పనులకు బిల్లులో మంజూరుకు కాంట్రాక్టర్లు చేసిన వారికి అండగా ఉంటామని అండగా ఉంటామని భరోసానీ కల్పించారు. ఆయా శాఖల అధికారులతో గ్రామాలలోని వివిధ సమస్యలు పరిష్కార మార్గాలను చర్చించారు. శాఖల అధికారులు పాల్గొని సేకరపరమైన అభివృద్ధిని, సమస్యలను వివరించారు. అనంతరం ఎంపీపీ అలేఖ్య వినిల్ 33 గ్రామ పంచాయితీ సర్పంచ్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి శ్రీనివాస్, తహసిల్దార్ గంటా ప్రతాప్, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ మోడల్ హైస్కూల్లో విద్యార్థులకు దంత పరీక్షలు







**కుత్బుల్లాపూర్, జనవరి 29 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కేంద్రంలో నిర్వహించబడుతున్న సీఎంఆర్ మోడల్ హైస్కూల్లో విద్యార్థులకు మల్లారెడ్డి దంత వైద్య కళాశాల వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులలో సోమవారం 250 మంది విద్యార్థులకు వైద్యులు సిబ్బంది అంత సంబంధం పరీక్షలు నిర్వహించి వైద్య సహాయం అవసరమైన 20 మంది విద్యార్థులను వైద్యులు గుర్తించి వారికి కావలసిన వైద్య సహాయం అందిస్తామని వైద్యులు సూచించారు. దంత సమస్యలు వున్న విద్యార్థులను ఆసుపత్రికి తీసుకొని వెళ్లి కావలసిన వైద్య సహాయము అందేలా చర్యలు తీసుకుంటామని డాక్టర్ ముగ్ధా తెలిపారు. పాఠశాల చదువుతున్న మరి కొంతమంది విద్యార్థులు దంత పరీక్షలు నిర్వహించుకోవలసిన అవసరం ఉన్నందున వారందరికీ దంత పరీక్షల నిర్వహించి అవసరమైన వారందరికీ కావలసిన వైద్య సేవలు అందిస్తామని సందర్భంగా దంత వైద్య బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హరిశంకర్, ఏవో సతీబాబు, దంత వైద్యుల బృందం ప్రధాన వైద్యురాలు డాక్టర్ ముగ్ధా, డాక్టర్ సరే మేహరీన్, డాక్టర్ షఫియా ఇమ్రోజ్, డాక్టర్ సఫియాన ఫాతిమా, డాక్టర్ సఫియా సుల్తానా, డాక్టర్ లక్ష్మీ ప్రియా, డాక్టర్ హారిక ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విజయోత్సవ సభ విజయవంతం

**మహేశ్వరం, జనవరి 28 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఆర్ కె పురం ఖిలా మైసమ్మ దేవాలయం, కర్మాన్ ఘాట్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించిన మహేశ్వరం నియోజకవర్గ ప్రజల గొంతుకగా ఉంటా...ప్రజలు ఉంచిన బాధ్యతను నెరవేరుస్తా.మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు మరింత బాధ్యతగా ఒక సేవకురాలిగా సేవ చేస్తా..నాపై చూపుతున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మరిచిపోను. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్ వై ఆర్ గార్డెన్లో జరిగిన విజయోత్సవ సభలో పాల్గొన్న మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డ ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ నియోజకవర్గంలోని



మహేశ్వరం,కందుకూరు మండలాల,జల్ పల్లి,తుక్కుగూడ మునిసిపాలిటీల,బడంగ్‌పేట్, మీర్ పేట్ కార్పొరేషన్ల,సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్ల బిఆర్ఎస్ శ్రేణులు,ప్రజాప్రతినిధులు, నాయకులు,అనుబంధ సంఘాల నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన పలువురు నేతలు

**కుత్బుల్లాపూర్, జనవరి 29 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పదవీకాలం నాలుగు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేషన్ చెందిన పలువురు నేతలు మేయర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ ను కలిసిన వారిలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, బి ఎం ఎం ఎం డబ్ల్యూ ఏ ప్రెసిడెంట్ ఖలీల్ అహ్మద్(ఖాన్ సాబ్),జెనరల్ సెక్రెటరీ ఎంఏ నబీ షర్ఫ్.ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా దిగ్విజయంగా నాలుగు ఏండ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మేయర్ కు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్,సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్ ఇతర ముఖ్యులు తదితరులు.



## బీటీ రోడ్డు పనులు ప్రారంభం

**మునిపల్లి జనవరి 29( నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మేళా సంఘం గ్రామానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు చెడిపోవ దంతో



గ్రామస్తులు నానా అవస్థలు పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేళ సంఘం గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభించారు. మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్ సోమవారం రోడ్డు పనులను పరిశీలించారు.

## క్యూములేటివ్ పరీక్షల పరిశీలన

● మండల విద్యాధికారి శ్రీ బీమ్ సింగ్

**కొండాపూర్ జనవరి 29 (నినాదం న్యూస్):** పదోవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్యుములేటివ్ పరీక్ష నిర్వహణకు జెడ్ పి హెచ్ ఎస్ కొండాపూర్ ,జెడ్ పి హెచ్ ఎస్ తెర్పోల్, పాఠశాలలను మండల విద్యాధికారి బీమ్ సింగ్



పరిశీలించారు తేర్పోల్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న రాగి జావా ను పరిశీలించి త్రాగి జావా బాగుందన్నారు. అలాగే విద్యార్థులకు స్టీల్ గ్లాసులలో రాగి జావను అందిస్తున్న తీరును చూసి అభినందించారు. అనంతరం ఎంపీపీ ఎస్ తెర్పోల్ పాఠశాలలో ఎఫ్ .ఎల్. ఎన్ .ప్రకారం ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు.

## ఫోటోగ్రాఫర్ యూనియన్ మండల అధ్యక్షులుగా మల్లెల సతీష్



**పెనుబల్లి జనవరి 29( నినాదం న్యూస్):** పెనుబల్లి మండలం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు గోదా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .పెనుబల్లి మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ కమిటీని ఏకగ్రీవ ఎన్నిక జరిగినది . ఎన్నికలో భాగంగా పెనుబల్లి మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లెల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా చాట్ల వీరభద్రం,కోశాధికారిగా పెద్దప్రోలు వరప్రసాద్ , ఉపాధ్యక్షులుగా అనంతోజు శ్రీనివాసరావు ,వేముల మధుసూదన్ రావు , ప్రచార కార్యదర్శిగా వేముల సీతారాములు,సహాయ కార్యదర్శిగా పెరుమాళ్ళ శ్రీనివాసరావు , ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ వత్సవాయి కనకాచారి, వేముల రవి , జిల్లెల్ల ప్రసాద్ ,మల్లెల రాంబాబు ,రంగాచారి గుజ్జ హరీష్ ,మిద్దె భాస్కర్ ,చలపతిరావు ,రంజాన్ వలి, కొప్పుల గోపాల్, వేముల వెంకటేశ్వరరావు గారు మరకాల మధుగారు, బజ్జూరు నాగేశ్వరావు, జిల్లెల్ల వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ లీకేజీ పైపులైను మరమ్మతులు చేపట్టండి

● కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, జనవరి 29 (నినాదం న్యూస్) :** వాటర్ లీకేజీ పైపులను మరమ్మతులు చేపట్టాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీఎం సునీల్‌తో కలిసి వివిధ కాలనీల్లో సీవరేజీ లైన్ల ఏర్పాటు వినతి పత్రం అందజేశారు, ముఖ్యంగా కిష్టమ్మ ఎన్‌క్లేవ్, పెంటరెడ్డి నగర్, ఎగ్జిక్యూటివ్ కాలనీ, బండ బస్తీ, కుమ్మరి బస్తీల్లో వాటర్ లైన్ల ఏర్పాటుపై ఫిర్యాదు చేశారు. అన్ని సమస్యలను అవసరమైన పనులు చేయాలని జీఎం కు కార్పొరేటర్ అభ్యర్థించారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్వాల్, జనవరి 29 (నినాదం న్యూస్)**

అల్వాల్ డివిజన్ లోని అల్వాల్ హిల్స్ కాలనీలో కీర్తి శేసులు ఐనవోలు సరస్వతి రెడ్డి గారి దశదిన కర్మ కార్యక్రమానికి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై కీర్తి శేసులు ఐనవోలు సరస్వతి రెడ్డి గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కీర్తి శేసులు ఐనవోలు సరస్వతి రెడ్డి గారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతానికి రిజర్వేషన్లు కల్పించాలి

● బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి



**కొండాపూర్ జనవరి 29 (నినాదం న్యూస్):** చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జనాభా ప్రకారం బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలనికోరారు. తెలంగాణ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, లోక్ సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు జనాభా శాతం ప్రకారం ఎంపీ సీట్లు ఇవ్వాలన్నారు. కులాల వారీగా జనాభా లెక్కలు తీసి పంచాయతీరాజ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు అమలు మరియు చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల అమలుకై ఫిబ్రవరి. 5, 6 ,తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**మహేశ్వరం, జనవరి 28 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బావి భారత ప్రధానమంత్రి శ్రీ రాహుల్ గాంధీ గారు అన్ని వర్గాల ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, ప్రజల న్యాయం కోసం భారత్ న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా కేంద్రంలో అధికారం రాగనే ఆన్ని రాష్ట్రాలో కులగణన చేస్తమని ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కులగణన సంబంధించిన చర్యలు చేపట్టడానికి ఆదేశించిన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి అభినందనలు తెలుపుతూ స్వాగతిస్తున్నామని అన్నారు. తెలంగాణలో కులగణన చేపడుతామని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి ఉందని అన్నారు. ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ప్రకటింరన్నారు. 1931వ సంవత్సర కులగణన తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి కులగణన చేపట్టలేదని,రాహుల్ గాంధి గారు భారత్ జోడో యాత్ర,భరత్ జోడో న్యాయ్ యాత్ర లో భాగంగా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే దేశం లో కుల గణన చేపట్టి న్యాయం చేస్తామని సహా సో పెతమైన నిర్ణయం తో తొలి అడుగు గా తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కులగణన చేపడతామని ప్రకటించడం హర్షనీయమని అన్నారు. జనాభా దామాషా ప్రకారం కుల ప్రాతిపదిక బీసీ ఎస్సీ ఎస్టీ ఉపకులాల గణన తెలుతుంది అని రిజర్వేషన్ల ద్వారా విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయరంగాల్లో, చట్టసభలో సమాన అవకాశాలు లభించి, ఆయా కులాలకు సమాజంలో గౌరవం ఏర్పడి సమ సమాజం ఏర్పడుతుందని అన్నారు. సమగ్ర కులగణన ప్రభుత్వ లక్ష్యమని, కులగణన వల్ల భావితరాలకు ప్రయోజనాలు చేకూర్చడమే తమ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్రంలో కులగణన చేపట్టడం వల్ల అణగారిన వర్గాలకు అన్నీ సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో కులాల మధ్య ఏర్పడిన అసమానతలను రూపుమాపాలంటే, కులాలవారీగా జనగణన తప్పనిసరి అని అన్నారు. రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారమే కులగణన జరుగుతుందని అన్నారు. రాబోయే కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో అన్ని రాష్ట్రాలలో కులగణన చేపట్టి అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అదికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కమ్లిమోత్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల అధ్యక్షులు బీచ్యా నాయక్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర గిరిజన సేవాసంగం అధ్యక్షులు హన్మా నాయక్, లక్ష్మయ్య, లక్ష్మణ్, చేందోజి, యాదగిరి రెడ్డి, కృష్ణ, శేఖర్ గౌడ్, ప్రభు, బిక్కు నాయక్, క్యామ రాజేష్, శ్రీను నాయక్, ఇమ్రాన్ బాబా, పురుషోత్తం, మహేష్, నరేష్, శ్రీశైలం, రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోటరీ క్లబ్ చేయూత

● 350 మంది విద్యార్థులకు కంప్యూటర్లు అందజేత




**సదాశివపేట, జనవరి 29(నినాదం న్యూస్):** మొయినాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూతనిచ్చారు. సదాశివపేట పట్టణంలోని రవీంద్ర మోడల్ స్కూల్ లో రోటరీ క్లబ్ అధ్వర్యంలో హ్యాపీ స్కూల్ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు షూస్,కంప్యూటర్స్,లైబ్రెరీ సామగ్రి ,స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు , బిఆర్ఎస్ నాయకుడు చింతా సాయినాథ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు రోటరీ క్లబ్ అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు,తలిదండ్రులు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని అన్నారు. రోటరీ క్లబ్ వారి సేవలు అభినందనీయమని, వారి సేవలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని అన్నారు. అనంతరం రోటరీ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఓదెల రాజశేఖర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రోటరీ క్లబ్ రెండు అంశాలపై సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఒకటి వైద్యం, మరొకటి విద్యా అని తెలిపారు. రోటరీ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశం బీదవారికి, విద్యార్థులకు చేయూతను అందించడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. రోటరీ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఓదెల రాజశేఖర్ కూడా రవీంద్ర మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థినినని, తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలని రోటరీ క్లబ్ వారిని ఒప్పించి పాఠశాలకు, విద్యార్థులకు కనీస వసతులు కల్పించడం జరిగిందన్నారు. 350 మంది విద్యార్థులకు షూస్, లైబ్రరీ, టేబుల్స్, చైర్స్, కంప్యూటర్స్ అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మోయినాబాద్ బ్రాంచ్ అధ్యక్షురాలు అచల, పాఠశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, రోటరీ క్లబ్ జహీరాబాద్ బ్రాంచ్ అధ్యక్షుడు సంగ్రామ్ పటేల్, రోటరీ క్లబ్ సంగారెడ్డి బ్రాంచ్ అధ్యక్షుడు లింగాగౌడ్, రోటరీ క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

## రాజకీయాల కతీతంగా అభివృద్ధి చేద్దాం



**మహేశ్వర, జనవరి 28 (నినాదం న్యూస్):** కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో వడ్డెర కులస్తుల కమ్యూనిటీ భవన నిర్మాణమునకు పార్లమెంటు సభ్యులు శ్రీ పోతుగంటి రాములు గారి ప్రత్యేక నిధుల నుండి మంజూరు అయిన రూ. 5 ఐదు లక్షల ప్రొసీడింగు మరియు గ్రామాపంచాయతి తీర్మాన పత్రాలను సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఇతర నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన పార్లమెంటు సభ్యులు రాములు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కలసి పనిచేస్తూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, వార్డు సభ్యులు బిక్షపతి, రామచంద్రయ్య నాయకులు రేపని యాదయ్య, జంగయ్య, గండికోట యాదయ్య, రేపని శ్రీను, వరికుప్పల బాలయ్య, మంగళపల్లి నరసింహ, నాగార్జున, నరసింహ పాల్గొన్నారు.

## పురుగులమందు తాగి వ్యక్తి మృతి



**పెనుబల్లి జనవరి 29 (నినాదం న్యూస్):** పురుగుమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి పెనుబల్లి మండలం పరిధిలోని మర్లకుంట గ్రామానికి చెందిన కొయ్యల వెంకటేశ్వరరావు( 50) కూలీ గత కొంతకాలంగా మద్యానికి బానిసై కూలి పని చేసి వచ్చిన పైకాన్ని ఇంట్లో ఇవ్వకుండా మద్యం తాగుతూ...భార్యను ఇబ్బందికి గురి చేస్తున్నాడు. కుటుంబ సభ్యులైన భార్య నాగరత్నం , కుమారుడు మందలించినారని మనస్థాపంతో శనివారం సాయంత్రం సమయంలో గుర్తుతెలియని పురుగుల మందు తాగినాడు. వెంకటేశ్వరరావు ఇంటిలో వాంతులు చేసుకుంటుండగా తన భార్య చూసి వెంటనే పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. కొయ్యల వెంకటేశ్వరరావు చికిత్స పొందుతూ.. ఆదివారం రాత్రి మృతి చెందినట్లు అక్కడి డాక్టర్లు నిర్ధారించినారు. మృతుని భార్య కోయిల నాగరత్నం వీయం బంజర్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు. ఎస్సై జి సూరజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాయి రెడ్డి నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**అల్వాల్ ,జనవరి 29 (నినాదం న్యూస్)**



అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి సాయిరెడ్డి నగర్ కాలనీలో ఆదివారం నూతన కాలని కమిటీ ఎన్నికల ఉత్కంఠ భరితంగా సాగాయి. నూతన కాలని అధ్యక్షునిగా నెల్లూరి దిలీప్, వైస్ ప్రెసిడెంట్ గా కే శ్రీలత, జనరల్ సెక్రటరీగా వి విజయకుమార్, జాయింట్ సెక్రెటరీగా ప్రతాపరెడ్డి, ట్రెజరర్ గా దివ్యవాణి, లను కాలనీ వాసులు ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు.

## సమస్యల పరిష్కారం ప్రజావాణి లక్ష్యం

**అల్వాల్ జనవరి 29 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసము ప్రజావాణి కార్యక్రమం అని డిసి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజావాణి లో సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ ప్రతి సోమవారం ప్రజావాణిలో పలు సమస్యలపై దరఖాస్తు దారులు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి విన్నవించుకున్నారు. ముఖ్యంగా పెన్షన్ కోసం వికలాంగుల దరఖాస్తులు, దోమల బెడద పై మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజు జితేంద్ర నాథ్, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, సమస్యలపై డిసి కి వినతి పత్రం సమర్పించారు. ప్రజావాణిలో అల్వాల్ వివిధ రంగాల మున్సిపల్ అధికారులు, ఉన్నారు. అధికారులు ఈ ఈ రాజు,, డిసిపి సాంబయ్య, ఏ ఏం హెచ్ వో మంజుల, ఎంటమాలజిస్ట్ ఏ ఈ అనిల్, ఏ ఈ లక్ష్మి , ప్రేమ్, పాల్గొన్నారు.



# కేజీబీవీ పాఠశాలలో 'పరిచయ్' శిబిరం

**మునిపల్లి జనవరి 29( నినాదం న్యూస్)** సంగారెడ్డి జిల్లా గుడిపల్లి మండలంలోని తాటిపల్లి కస్తూరిబా వసతి గృహంలో ఎన్జీవో వాయిస్ 4 గర్ల్స్ ఆధ్వర్యంలో 'పరిచయ్' శిబిరం నిర్వహించారు. షెడ్యూల్డ్ తెగల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఎన్జీవో వాయిస్4 గర్ల్స్ పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. పాఠశాలలు అకడమిక్ మరియు నాన్-అకడమిక్ విద్య రెండింటికీ ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తాయిని తెలిపారు . హైదరాబాద్ కు చెందిన ఎన్జీవో, వాయిస్ 4 గర్ల్స్ ప్రస్తుతం తెలంగాణలోని 16 తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 10 రోజుల పాటు 'హర్ వాయిస్' క్యాంపుల మొదటి దశ – 'పరిచయ్'ని నిర్వహిస్తోందన్నారు. శిబిరంలో, బాలికలు యుక్తవయస్సు, ఋతుక్రమ ఆరోగ్యం,





ప్రాథమిక హక్కులు మరియు హింస గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

సంస్కృతి, సమాజం నిర్దేశించినట్లుగా బలం, అందం, లింగం యొక్క ప్రమాణాలను ఆత్మపరిశీలన చేసుకోవడానికి వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ విద్యా శిబిరాలు 10 రోజుల పాటు కేజీబీవీ తాటిపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్నారు. 113 విద్యార్థులు ప్రస్తుతం. ఈ శిబిరానికి హాజరువుతన్నాని తెలిపారు.

వాయిస్ 4 గర్ల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూషా భరద్వాజ్ మాట్లాడుతూ, "సరైన జ్ఞానం మరియు నైపుణ్యాలను అందించినప్పుడు, అమ్మాయిలు తమ జీవితాలను వారి చుట్టూ ఉన్న వ్యక్తులను కూడా మార్చగలరు అని అన్నారు. 10 రోజుల 'పరిచయ్' శిబిరాన్ని ముగించేందుకు, బాలికలు తాము నేర్చుకున్న వాటిని ప్రదర్శించి, పాల్గొన్నందుకు ధృవీకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# ముఖ్యమంత్రిని అవమానపరుస్తే చూస్తూ ఊరుకోం నాలుక కోస్తాం

- కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దు ఖబర్ధార్
- కెటిఆర్ వాఖ్యలను తీవ్రంగా ఖండించిన
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 29(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కెటిఆర్ చేసిన వాఖ్యలను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమెరికాలో హెటల్లో పని చేసిన కేటి రామారావు ఉద్యమం చాటున ఎమ్మెల్యే కావచ్చని స్వార్థంతో వచ్చి ఇంకొకరిది గుంజుకొని ఎమ్మెల్యే అయిన చరిత్ర కలిగిన వ్యక్తి అని,అన్నారు.రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి కేసిఆర్ కుంటుబ రాచరికపు మోసపూరిత పాలన పై పోరాటం చేసి ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని అవమాన పరిచే విధంగా కెటిఆర్ అహంకారపు మాటలు మానుకోక పోతే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని నాలుక కొస్తారని నరేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఎవరు బుద్రకానో ఎవరు పిట్టలదొరనో ప్రజలందరికి తెలుసని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక కాంగ్రెస్ ప్రజా పాలనను చూసి ఓర్వలేక కెటి రామారావు ఎదిపడితే అది మాట్లాడుతున్నాడని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అఖిల్,దన్న సింగ్,కుర్ర పోచయ్య,జీడి రమేష్,ముక్క భాస్కర్,ముల్కల కవిత, జ్యోతి రెడ్డి,లయక్, చంద్రయ్య గౌడ్,పెద్దిగారి తిరుపతి, మామిడి సత్యనారాయణ రెడ్డి, మహమ్మద్ భారీ,బషీర్,నెల్లి నరేష్,సిరాజొద్దీన్,ఖలీల్,జమీల్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా




**జగిత్యాల, జనవరి 29 (నినాదం న్యూస్):** ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్స్ పరీక్షలు రాసే విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్స్ పరీక్షలు రాసే విద్యార్థులకు తీసుకోవాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి వెళ్ళే విధంగా బస్సులు ఎక్కువగా సకాలంలో పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకునే విధంగా వేయించాలని ఆర్టీసి అధికారులకు కలెక్టర్ సూచించారు. జిరాక్స్ సెంటర్లో పరీక్షా పేపర్ డౌన్ లోడ్ చేసి ప్రింట్ చేయించాల్సి ఉంటుందని, విద్యార్థులు పరీక్షా రాసే సెంటర్ వద్ద నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా రాసే కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఒక ఆశా వర్కర్ ను అవసరమైన మందులతో అందుబాటులో ఉండే విధంగా పరీక్షకు ఒక గంట ముందు పరీక్షా పూర్తీ అయిన తర్వాత ఒక అరగంట తర్వాత వెళ్ళిపోయే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు అవగాహన కేంద్రం ప్రారంభం



**కరీంనగర్, జనవరి 29(నినాదం న్యూస్):** ఓటరు అవగాహన కేంద్రము డిమాంస్ట్రేషన్ సెంటర్ ఓటరుకు ఈవిఏం పై అవగాహనా కలిపించుట కొరకు, ఈవిఏం కేంద్రంను మానకొండూర్ మండల .తహశీల్దార్ కార్యాలయం నందు, తహశీల్దార్ సిహెచ్ .రాజు సోమవారం రోజున ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఈవిఏం పై మొదట సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఓటర్లకు అవగాహన ఇచ్చే విధానం సూచించారు.ఈ కార్యక్రమం లో నాయబ్ తహసీల్దార్ ఏంఎ నావాజ్, ఎన్నికలు నాయబ్ తహసీల్దార్ రాకేష్, మండల గిర్ధవర్, జయ లక్ష్మి, ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అనాధ శవానికి ఎండిఆర్ ఫౌండేషన్ అంత్యక్రియలు

**ఆర్థిక సహాయం అందించిన మాదిరి పృథ్వీరాజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 29 (నినాదం న్యూస్):** పోట్టకూటికోసం వచ్చి పటాన్చెరువు మండలం ఇస్నాపూర్ ఇంద్రమ్మ కాలనీలో నివాసం ఉంటున్న కలకత్తా చెందిన సుమారు 40 సంవత్సరాల శివ రోజు లాగానే డ్యూటీకి వెళ్లి వచ్చి పడుకున్నడు రెండు రోజులుగా ఇంటి నుంచి బయటకు రాకపోవడంతో ఇంటి యజమాని తలుపు కొట్టగా ఎంతకు పలకకపోవడంతో స్థానిక పోలీసు స్టేషన్లో సమాచారం అందించగా అతనికి అనారోగ్య కారణంగా మరణించినట్లు నిర్ధారించారు. మృతుడికి సంబంధించిన వారి కోసం సమాచారాలు సేకరించగా, ఎవరు లేక పోవడంతో మృతుడికి ఎండి ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, జాన్ అంత్యక్రియలు నిర్వహించారు.

## కర్చల్ గ్రామంలో కుస్తీ పోటీలు

- ముగిసిన ఊరిషే షరీఫ్ జాతర ఉత్సవాలు



**రాయికోడు, జనవరి 29 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని కర్చల్ గ్రామంలో గత ఐదు రోజుల నుండి కొనసాగుతున్న శ్రీ హజరత్ శనూరే ఇమామ్ శ్రీ హజరత్ సయ్యద్ యాదుల్ల హుస్సేన్ 101 దేవుళ్ల జాత ఊర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముగింపు రోజైన సోమవారం గ్రామ సర్పంచ్ కాపు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మల్లయోధులచే కుస్తీ పోటీలు నిర్వహించారు. ముందుగా కొబ్బరికాయల కుస్తీ పోటీలు నిర్వహించి చివరికి వెండి కడియాల కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ యొక్క కుస్తీ పోటీలలో మల్లాయోధులు ఆసక్తికరంగా హెూరాహెూరీగా తలపడ్డారు. విజేతలైన మల్ల యోధులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి జి అంజయ్య, ఎస్సై వెంకట్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ల చేతుల మీదుగా విజేతలకు వెండి కడియాలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శారద భాయ్ సుభాష్ పాటిల్, సర్పంచ్ లు కేదార్నాథ్ పాటిల్, హనుమంతు, మైపాల్ రెడ్డి, తులిజమ్మ మొగులయ్య, ఇందూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు హన్మకొండ, మాజీ అధ్యక్షులు నజీరుద్దీన్, ఎంపీటీసీ పట్లోల్ల నవనీత విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జి శంకర్, నిర్వాహకులు బాబు, రుక్మద్దీన్ మాజీ ఎంపీటీసీ బాబు కుమార్, ఉమరా?న్ నర్సారెడ్డి, మాజీ సర్పంచులు సంజీవులు, మాణిక్యం, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## దారుస్సలాంను సందర్శించిన ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మాత్ బేగ్

- ఆత్మీయంగా ఎమ్మెల్సీనీ సన్మానించిన గులాం అహ్మద్ హుస్సేన్

**కరీంనగర్, జనవరి 29 (నినాదం న్యూస్):** ఎంఐఎం పార్టీ హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ సోమవారం నగరంలోని కరీంనగర్ ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్ఫలాంను సందర్శించారు. దారుసలాం ను ఏర్పాటు చేసి కరీంనగర్లో నగర ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ సారధ్యంలో ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, కలిసికట్టుగా పదునైన మెట్టుగా చేస్తున్న ప్రజాసేవ అభినందనీయమని ఎమ్మెల్సీ రహ్మాత్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికై తొలిసారి కరీంనగర్ దారుస్సలాం కు విచ్చేసిన ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ కు, ఎంఐఎం నగర శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాతో ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. అనంతరం ఎమ్ఐఎం పార్టీ నగరశాఖ నాయకులతో, కార్పొరేటర్లతో, డివిజన్ల బాధ్యులతో, ముఖ్య కార్యకర్తలతో సమావేశమై ఎమ్మెల్సీ పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎంఐఎం అధ్యక్షుడు అజీమ్ బిన్ మహియా, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం సిటీ జనరల్ సెక్రటరీ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఖమరుద్దీన్, కోశాధికారి ఇబ్రహీం, నాయకులు అలిబాబా, అజర్, సాజిద్, బాల్ రాజ్, అంజద్ ఖాన్, సాజిద్ మాజిద్, పెద్దపల్లి నాయకుడు ఇమ్రాన్, యాఖుబ్, సలీం, సమీ తదితరులు ఉన్నారు.

## సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

- జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు
- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు



**జమ్మికుంట, జనవరి29(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకొని జాతర నిర్వహణలో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేయవలసిన ఏర్పాట్లు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అమ్మవార్లకు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు.. చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, వైద్య సౌకర్యం, రవాణా సౌకర్యం లాంటివి అన్ని అందిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకాల రమేష్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ బోల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలి

- కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు



**కరీంనగర్, జనవరి 29(నినాదం న్యూస్):** యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కరీంనగర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కరీంనగర్ నగర పాలక సంస్థలో సానిటేషన్ విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్లు గా పనిచేస్తూ ప్రభుత్వం నుంచి లక్షల్లో జీతం తీసుకుంటూ కార్యాలయానికి ఫీల్డ్ కు మాత్రం జాబ్ చాట్ ప్రకారం ప్రతిరోజు విధులకు హాజరు కావడం లేదు అయినప్పటికీ బయోమెట్రిక్ మిషన్లో వారి యొక్క హాజరు సంబంధిత సానిటేషన్ విభాగపు ఇన్చార్జి యధావిధిగా ప్రతిరోజు నమోదు చేస్తున్నారు. వీరికి బదులు ఇతరులు డివిజన్లో విధులను చేపడం ద్వారా ప్రతినెలా రెగ్యులర్ పబ్లిక్ హెల్త్ వర్కర్ పూర్తి జీతం తీసుకుంటున్నారని, నా దృష్టికి కొంత మంది తీసుకువ చ్చినారు. ఇట్టి విషయమై కార్యాలయాపు సీసీటీవీ ఫుటేజీ స్మార్ట్ సిటీ ఐసిసి సీసీటీవీ ఫుటేజ్ బయోమెట్రిక్ అటెండెన్స్ మిషన్లో నమోదు అయి ఉన్న పబ్లిక్ హెల్త్ వర్కర్ ల ఫింగర్ ప్రింట్లను వివరములు వీరి యొక్క నిజమైన ఫింగర్ ప్రింట్లతో పోల్చి విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోగలరని జిల్లా జాయింట్ కలెక్టర్ లోకల్ బాడీస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహమ్మద్ అమీర్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, సిరిపురం నాగప్రసాద్,హరీష్ గౌడ్, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రసభాసగా మండల సర్వసభ్య సమావేశం



**కరీంనగర్, జనవరి 29(నినాదం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచన శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులతో సమానంగా వేదికపై తనకు కుర్చీని ఏర్పాటు చేయకపోవడంపై స్థానిక జడ్పీటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అసహనం వ్యక్తంచేస్తూ,మండలం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు జడ్పీటిసి, ఎంపీపీ లు జోడెడ్లలాగా పైన కూర్చొని మాత్రమే సభలు జరిగేవని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్తగా సభలో జడ్పీటిసికి కింద కుర్చీ వేయడం వచ్చిందా అని ప్రశ్నించారు. వస్తే తప్పకుండా కూర్చుంటానని తనకు కింద కూర్చోవడం నామూషికాదని, ప్రజలు మండల సమస్యలు పరిష్కరించమని తనకు జడ్పీటిసి గా అవకాశం కల్పించారని, ఎక్కడ కూర్చున్నా, ప్రజల్లో నాకు గౌరవం ఉంటుందని కానీ ఈ సభలో తనకు జరిగిన అగౌరవానికి ఎమ్మెల్యే బాధ్యులా ఎంపీపీ బాధ్యులా అని ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఇంతవరకు ఎవరి ఇష్టం వచ్చినట్టు వారి అరాచకం సాగిందని, ఇకనుండి ఆ అరాచకం జరగదని స్టేజిపై ఎవరు కూర్చోవాలని నిర్ణయిస్తే వారే కూర్చోవాలని ఘాటుగా బదులు ఇచ్చారు. జెడ్పీటిసికి ఎంపీపీకి మధ్య వాదనలు ముగిసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఒక నియంతృత్వ పాలనలో 9 ఏండ్ల కాలం గడిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి ప్రతి గ్రామంలో ఏ సమస్యలున్నా సహృదయంతో ప్రభుత్వం పరిష్కరిస్తుందని దయచేసి గత పాలకులకు సహకరించవద్దని అధికారులను విజ్ఞప్తి చేశారు. మానకొండూర్ మండలం మండలంలో భూకబ్జాలు విపరీతంగా జరిగాయని, కాంగ్రెస్, తెలుగుదేశం కాలంలో జరగనటువంటి భూకబ్జాలు గత ప్రభుత్వ పాలనలో జరిగాయన్నారు. మండలంలో ఏ భూ సమస్య ఉన్న అది పరిష్కరించాలని తాహసిల్దార్ ను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ల పదవీకాలం ముగుస్తుండడంతో సభకు వచ్చిన సర్పంచ్లను ఎమ్మెల్యే కవ్వంపల్లి సన్మానించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటిసారిగా సర్వసభ్య సమావేశానికి వచ్చినందుకు సర్పంచులంతా కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సిహెచ్ రాజు ఎంపీడీవో రాజేశ్వరరావు ఆర్యులు ప్రవీణ్ సత్యనారాయణ పంచాయతీరాజ్ శాఖ ఏఈ మల్లేశం విద్యుత్ శాఖ ఏఈ వాషింగ్ అహ్మద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు ఆయా శాఖల అధికారులు అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి



**కరీంనగర్, జనవరి 29(నినాదం న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ప్రయాణికుల భద్రత దృష్ట్యా తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం నాడు కరీంనగర్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు బస్టాండ్ ఇన్ గేట్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఏసిపి సర్వర్ మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడంవల్ల ఇతర వాహనదారులకు సహకరించినట్లే కాకుండా వ్యక్తిగత భద్రత కూడా సాధ్యమవుతుందన్నారు. దాదాపు 100కు పైగా ఆటోల నుంచి అదనంగా పరిమితికి మించి డ్రైవర్ పక్కన ప్రయాణికులు కూర్చునే విధంగా అమర్చిన సీట్లను, మ్యూజిక్ సిస్టంలను, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా అమర్చిన పరికరాలను తొలగించామన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ లతో పాటు ఇతర రోడ్డు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించాలని, పరిమితికిమించి ప్రయాణికులను చేరవేయరాదని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి నటువంటి ఆటో డ్రైవర్లను గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఇకపై నిరంతరం కొనసాగు తాయని తెలిపారు. ఆటో డ్రైవర్ లే కాకుండా ఇతర వాహనదారులు కూడా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్లు రాజు, సాగర్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో తెరపైకి రేపాల కొత్త మండల డిమాండ్

**రేపాల మండల సాధన సమితి ఏర్పాటు**

**మాధవరం చెరువును రిజర్వాయర్ గా మార్చాలి**

**11 గ్రామ పంచాయతీలను కలిపి రేపాల మండలంగా ఏర్పాటు చేయాలి**

**కనీస సౌకర్యాలు కరువు**



**మునగాల,జనవరి 29 (నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలోని మునగాల మండలంలో రేపాల కేంద్రంగా రూరల్ మండలం ఏర్పాటు చేయాలని రేపాల గ్రామ పంచాయితీ కార్యాలయంలో రేపాల మండల సాధన సమితి అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేపాల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గంట సోమన్న రేపాల మండల ఏర్పాటు ఆవశ్యకతను గురించి మాట్లాడుతూ.... మునగాల మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయితీలు ఉన్నాయని,అందులో 11 గ్రామ పంచాయితీలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కింద ఉండగా,మరో 11 గ్రామ పంచాయితీలు నాన్ కెనాల్ కింద అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పటి నుండి నేటి వరకు అతివృష్టి,అనావృష్టి కారణంగా కరువు వచ్చినప్పుడల్లా మునగాల మండలాన్ని కెనాల్ ప్రాంతంగా భావించిన ప్రభుత్వాలు కరవు మండలంగా ప్రకటించక ఈ 11 గ్రామ పంచాయితీల రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కూడా సాగునీటి సౌకర్యం కల్పించక ఈ ప్రాంతం మొత్తం ఎడారిగా మారిందని,అనేకమంది రైతులు గ్రామాలను విడిచి పట్టణాలకు వలస పోతున్నారని,ఉన్న కొద్దిమంది చిన్నసన్నకారు, కౌలు రైతులు బోర్లు, బావులు, చెరువుల మీద ఆధారపడి వ్యవసాయం చేసినా భూగర్భ జలాలు అడుగంటి,సరిపడా పంటపొలాలకు నీరందక నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న మాధవరం చెరువును రిజర్వాయర్ గా మారిస్తే ఈ ప్రాంత ప్రజలకు సాగు,తాగు నీరు అందే అవకాశం ఉంటుందన్నారు. కానీ,గత 75 ఏళ్లుగా ఈ ప్రాంతంపై ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నాయని, అందుకే అన్ని రంగాల్లో ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో మిగిలిపోయిందన్నారు. అలాగే మునగాల మండల కేంద్రానికి వెళ్ళాలంటే సుమారు 15 నుండి కి.మి. వెళ్లాల్సిన పరిస్థితి ఉందని,రవాణా వ్యవస్థ సరిగా లేక విద్యార్థులు, ప్రజలు అవస్థలు పడుతున్నారని,65 వ జాతీయ రహదారిపై మొద్దుల చెరువు నుండి ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిని కలిపి మోతె మండలం వరకు డబుల్ రోడ్డు ప్రతిపాదనలు వచ్చినా ఇంత వరకు కార్యరూపం దాల్చలేదని,దీనితో నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ సింగిల్ రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో రేపాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పశువుల ఆసుపత్రి,కెనరా బ్యాంకు మీ సేవ,రైతు వేదిక, విద్యుత్ సబ్ స్టేషన్ హైస్కూల్,హాస్టల్ సంబధిత ఉద్యోగుల,రైతువారి, వ్యాపార రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, అయినా ఈ ప్రాంతాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని వాపోయారు. జిల్లాలో అనేక నూతన మండలాల ఏర్పాటులో భాగంగా రేపాలను కూడా మండలంగా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నా దీనిపై అడుగేవారు లేక వెనుకబడి పోయిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మునగాల మండలాన్ని రెండు క్లస్టర్స్ గా విడగొట్టిందని మండలంలో ఉన్న రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒకటి మునగాలలో రెండోది రేపాలలో ఉన్నదని, మునగాల పి. హెచ్. సి కింద కెనాల్ కింద ఉన్న నర్సింహపురం,కోదండరామపురం,ఆకుపాముల, వంకొండాపురం, బరాఖత్ గూడెం,కృష్ణానగర్,నారాయణగూడెం,మునగాల, గణపవరం,తమ్మారెడ్డిగూడెం,కొక్కిరేణి 11 గ్రామ పంచాయితీలను,రేపాల పిహెచ్ సి పరిధిలో నాన్ కెనాల్ కింద ఉన్న నర్సింహులగూడెం, జగన్నాథపురం ,రేపాల, సీతానగరం, విజయరాఘవాపురం,కలకోవ,తాడ్వాయి,వెంకట రామాపురం, నేలమర్రి,ఈదులవాగు తండా, మాధవరం గ్రామ పంచాయితీల హెల్త్ క్లస్టర్ గా ఉన్నాయని తెలిపారు. రేపాల కింద 11 గ్రామాలు ఆరోగ్య,బ్యాంక్ ఇతరత్రా సేవల కోసం రేపాలకు రావాల్సి ఉంటుందని, తిరిగి మండల పనుల కోసం మునగాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఇది మరింత భారంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు,ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి,రేపాల కేంద్రంగా 11 నాన్ కెనాల్ గ్రామ పంచాయితీలను కలుపుతూ కొత్త మండల ఏర్పాటు కృషి చేయాలని కోరారు. రేపాల మండలం ఏర్పడితేనే ఈ ప్రాంత ప్రజల కష్టాలు తీరుతాయని లేదంటే ఇంకా వెనుకబడి పోతుందన్నారు. నాన్ కెనాల్ కింద ఉన్న ఈ 11 గ్రామాల ప్రజా ప్రతినిధులు,మేధావులు, యువకులు జరగబోయే రేపాల మండల సాధనలో పెద్ద ఎత్తున కలిసి రావాలని,మండలం ఏర్పడే వరకు ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రేపాల సర్పంచ్ పల్లి రమణా వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పల్లి ఆదిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వరికల రమేష్, మొగిలిచర్ల సత్యనారాయణ,రిటైర్డ్ ఉద్యోగి బెజవాడ సీతారాములు,రేపాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ చైర్మన్ సారిక చిన్న రామయ్య,మాజీ చైర్మన్ పోనుగోటి రంగా, సామాజిక కార్యకర్త పెరెల్లి బాబు,వార్డు మెంబర్ బత్తుల నర్సయ్య,గ్రామ పెద్దలు జిల్లపెల్లి వీరాస్వామి,కుంటిగొర్ల వెంకటేశ్వర్లు,గండు వీరబాబు,గండు సత్యనారాయణ,కందిబండ సురేష్,రిపోర్టర్స్ కందిబండ హరీష్,తోకల సైదులు,పాముల రాఘవేందర్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొర్లకుంటలో కార్డెన్ సర్చ్

**కాటారం జనవరి 29 నినాదం న్యూస్**

కొర్లకుంట గ్రామంలో మహా ముత్తారం ఎస్సై దాసరి సుధాకర్ మరియు సిఆర్పిఎఫ్ బృందం కలిసి కమ్యూనిటీకి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలతో నిర్బంధ తనిఖీల వల్లనే నేరాలను నిరోధించవచ్చని తెలియజేశారు అలాగే గ్రామంలోని నెంబర్ ప్లేట్ లేని వాహనాలను డాక్యుమెంట్లు లేని వాహనాలను సీజ్ చేసి ఫైన్ వేయడం జరిగింది చలాన్లు పెండింగ్లో ఉన్న వాహనాలను చలాన్లు కట్టినాక రిలీజ్ చేయడం జరిగింది అలాగే ప్రజలు ఎవరు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని వాటి వల్ల కుటుంబాలు ఆగం చేసుకోకూడదని హెచ్చరించాడు అలాగే గుడుంబా గంజాయి గుట్కా వంటికి దూరంగా ఉండాలని సూచించారు.





# పాత్రికేయుడి కుటుంబానికి అండగా నిలిచిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి

**జమ్మికుంట, జనవరి 29 (నినాదం న్యూస్)**
వీణవంక మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పత్తి కొండల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద ఉండడంతో ఈ విషయం తెలుసుకొన్న యాప్ టి వి సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరమర్శించారు. అనంతరం వారి అనుచరులచే పత్తి కొండల్ రెడ్డి కి వైద్య ఖర్చుల కోసం నిమిత్తం ఆర్థిక సహాయంగా ?10,000/- పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పిటిసి దసారపు ప్రభాకర్, వీణవంక గ్రామ మాజీ సర్పంచ్ చిన్నాల అయిలయ్య యాదవ్, వీణవంక కోఆప్షన్ సభ్యులు ఎండీ,అబ్దుల్ హమీద్, వెన్నంపల్లి నారాయణ,అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టి, దసారపు లోకేష్,తాళ్లపెల్లి కుమార్ స్వామి, తోట్ల రాకేష్, చిన్నాల శ్రీకాంత్,కోరే రాకేష్,నాగేందర్,కొమ్ము అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

- తెలంగాణలో కూడా పది పార్లమెంట్ సీట్లు పక్కా :
- దూబల శ్రీనివాస్ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్



**కరీంనగర్, జనవరి 29(నినాదం న్యూస్ ):** బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం టవర్ సర్కిల్లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీహార్ లో లోగడ కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యంతో ప్రభుత్వం ఏర్పాటయిందన్నారు. నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన కాంగ్రెస్ తన కనుసన్నలతో ఆధిపత్య ధోరణితో, ప్రజా వ్యతిరేక విధానాలతో అరాచక ప్రభుత్వాన్ని నడిపిందన్నారు. బీహార్ ప్రభుత్వం భారీ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రజా వ్యతిరేకతకు కారణమైన కాంగ్రెస్ ను వదిలించుకొని ఎన్డీఏలో చేరడం శుభ పరిణామం అన్నారు. ఆ దిశగానే కాంగ్రెస్ భాగస్వామ్యంతో ఉన్న ప్రభుత్వానికి నితీష్ కుమార్ రాజీనామా చేసి, ఎన్డీఏ బిజెపి మద్దతుతో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు ప్రజాస్వామ్య ప్రభుత్వం బీహార్లో ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. బీహార్ లో కొత్తగా ఏర్పాటు ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బండ రమణరెడ్డి, కార్పొరేటర్ అనూప్ కుమార్,కటకం లోకేష్, అవుదుర్తి శ్రీనివాస్, హరిశంకర్,లడ్డు ముందడా, రాయి రాము, హరిప్రసాద్ , సందీప్, ఆడిచెర్ల రాజు, తణుకు సాయి కృష్ణ, మాసం గణేష్, ఉమా మహేష్ పోరెడ్డి శ్రీధర్, నారాయణ బతిని మహేష్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, మహేష్, శ్రీనివాస్, బీజేపీ,బీజేవైఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గామ్ ఛలో అభియాన్

**నల్గొండ బ్యూరో, జనవరి 29( నినాదం న్యూస్ )**
జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గామ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా బిజెపి కార్యాలయంలో మండల కో ఆర్డినేటర్స్, కో కోఆర్డినేటర్స్ లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో ఫిబ్రవరి 4 తేదీ నుండి 11 వరకు ప్రతి ప్రవాసి కార్యకర్త గ్రామంలో 24 గంటలు ఉండి, మన ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టిన అనేక కేంద్ర పథకాల గురించి, గత 10 సంవత్సరాల పాలనలో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిచేలా చేసిన విషయాలను ఇంటిటికి తెలియజేయాలని అలాగే ప్రతి మండలంలో కమిటీలు, శక్తి కేంద్రం, బూత్ కమిటీలు, పన్నా కమిటీలు, వాట్సాప్ గ్రూప్ లు ఆక్టివ్ గా ఉండేలా చేసి, రాబోయే ఎంపీ ఎన్నికలో నల్గొండ పార్లమెంట్ మన పార్టీ గెలిచేల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ , కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి, కార్యక్రమ జిల్లా కో-కన్వీనర్ పెరిక మునికుమార్, దాసోజు యాదగిరి చారి, కంచర్ల విద్యాసాగర్, మండల పట్టణ బీజేపీ అధ్యక్షులు, పట్టణ మండల కో-ఆర్డినేటర్ లు, కో-కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల వారోత్సవాలు



**చింతపల్లి, జనవరి 29(నినాదం న్యూస్):** జాతీయ బాలికల వారోత్సవాల సందర్భంగా సీడీపీఓ లావణ్య కుమారి తీదేడు సెక్టార్ లోని ఘడియ గౌరారం గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బాల్య వివాహలు, బేటి బచావో, బేటి పడావో, బాలికల సంరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, వెంకటమ్మ, వీణ, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# నిజాయితీ గల నాయకుడు పొన్నం ప్రభాకర్

**● మల్యాల సుజిత్ కుమార్**

**జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు**



**కరీంనగర్, జనవరి29 (నినాదం న్యూస్ )**
నిజాయితీగల నాయకుడు మంత్రి అయితే సమర్థవంతమైన అధికారులను నియమించుకొని సామాన్య ప్రజలకు సురక్షిత పాలన అందిస్తారు అనేదానికి నిదర్శనం ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో పొన్నం ప్రభాకర్ మంత్రి అయిన తర్వాత చూపిస్తున్న పరిణామాలు అని పొన్నం ప్రభాకర్ ని కొనియాడారు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. స్థానిక భగత్ నగర్ లోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ శ్రేణులతో థాంక్యూ పొన్నమన్న థాంక్యూ కాంగ్రెస్ అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ సామాన్యులకు అండగా ఉంటారని నినాదాలు ఇస్తూ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజుకి మల్యాల సుజిత్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇకనుండి ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా ఎవరి ప్రలోభాలకు లోను కాకుండా ఎలాంటి మాఫియా కి భయపడకుండా సురక్షితంగా బతకొచ్చని గతంలో మంత్రిగా గంగుల కమలాకర్ అలాగే ఎంపీగా బండి సంజయ్ భూకబ్జాదారులకు మాఫియా కు అండగా నిలిచారని అలాగే వినోద్ కుమార్ ఏ రోజు కూడా ఒక నాయకునిలా వ్యవహరించలేదని అలాగే గంగుల కమలాకర్ ఒక స్థానిక శాసనసభ్యులు అయ్యి ఉండి భూకబ్జాదారులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయిస్తే వాళ్లని జైలుకు వెళ్లి పరామర్శించడం చూస్తుంటే ప్రజలందరూ టిఆర్ఎస్ పార్టీని అలాగే ఎంపీగా ఉండి ఏమీ చేయలేని బండి సంజయ్ ని చూసి చీత్కరించు కుంటున్నారని అన్నారు. ఇక మీదట ఇలాంటి వారి ఆటలు సాగవని ప్రజలందరూ ఎలాంటి సమస్య ఉన్న పోలీస్ వారిని సంప్రదించి తగు సేవలు పొందవల సిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు విలాస్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, సిరికొండ ప్రసాద్, దన్ను సింగ్, జేరిపోతుల వాసు, నెల్లి నరేష్, మెతుకు కాంతయ్య, పోరండ్ల రమేష్, జ్యోతి రెడ్డి, ముల్కల కవిత, గంగుల దిలీప్, గోపాల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ద్వారానే పట్టాలు సాధ్యం - ములకలపల్లి రాములు






**మునగాల,జనవరి 29 (నినాదం న్యూస్):** ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన ప్రతి ఒక్కరికి పట్టా హక్కులు రావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. సోమవారం మునగాల ఎమ్మార్వో కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.... మునగాల మండల కేంద్రంలో 60 సంవత్సరాల పూర్వం నాటి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చారని గడిచిన 50 ఏళ్ల కాలంలో ఇంటి స్థలాలు లేక పేదలందరూ ఒక్క ఇంటిలో నాలుగు కుటుంబాలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో 491 సర్వే నెంబరు లో, అట్లాగే ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో పేదలందరూ గుడిసెలు ఏర్పాటు చేయడం జరిగిందని గుడిసెలు వేసిన ప్రతి పేదవాడికి పట్టాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ యంత్రాంగం చిత్తశుద్ధితో ధనవంతులు ఆక్రమించుకున్న భూములన్ని బయటికి తీయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు కొందరు పెద్దలు ఆక్రమిస్తే అధికార యంత్రాంగం వారికి సపోర్ట్ చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పేదల కోసం కేటాయించిన భూమిలో పట్టా హక్కులు కల్పించి ఇందిరమ్మ గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి,కిన్నెర వెంకన్న, గడ్డం వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తొగటి వేలాద్రి, గట్టు శ్రీను, సాలె రవి, గోవిందు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి సిఐగా బాధ్యతలు చేపట్టిన కృష్ణ



**పెద్దపల్లి, జనవరి 29: (నినాదం న్యూస్)**
పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఆర్ కృష్ణ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో సిఐ గా పని చేసిన బి అనిల్ కుమార్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా, లక్షెట్టిపేటలో సిఐగా పనిచేసిన ఆర్ కృష్ణను పెద్దపల్లి సిఐగా నియమిస్తూ ఐజిపి తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆర్ కృష్ణ సోమవారం మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి, ధర్మారం, బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఆయా పోలీస్ స్టేషన్లలో లేదా నేరుగా సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. 24/7 పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటారని, అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సంబంధిత పోలీస్ స్టేషన్లకు, 100 కు డయల్ చేయాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని నేర రహిత సర్కిల్ గా పెద్దపల్లి ని తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా సిఐ కృష్ణ కోరారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన...



**కోదాడ,జనవరి 29 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఉత్తమ్ మంగళవారం పర్యటించనున్నట్లు మండల అధికారులు తెలిపారు. మండలంలోని లక్కవరం, శాంతినగర్ ,బోజ్జగూడెం తండా , అమీనాబాద్,,కొత్త గోల్ తండా, పాత గోల్ తండా, వసంతపురం,ఖానాపురం, (అజ్మీర తండా) సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి వస్తున్నట్లుగా తెలిపారు. త్రిపురవరం గ్రామంలో సిసి రోడ్ నిర్మాణంతో పాటు అదనపు గదుల, బస్సు షెల్టర్ , ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

## 8. 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**సుల్తానాబాద్, జనవరి 29 (నినాదం న్యూస్):** రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల బృందం కిరా ణా షాపులపై ఆకస్మితదాడి నిర్వహించి 8. 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఈ మే రకు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సోమ వారం అంగడి బజార్ లో గల కిరాణా షాపు లపై దాడి నిర్వహించి 8.15 క్వింటాళ్ల బియ్యం పట్టు కొని రెవెన్యూ సివిల్ సప్లై అధికారుల బృందం రేషన్ డీలర్లకు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి ఫకీరా, ఎఫ్ ఐ మల్లికార్జున్ రా వు రెవెన్యూ అధికారులు ఆర్ ఐ లు స్వాతి, శ్రీవాణి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ



**మంథని జనవరి 29( నినాదం న్యూస్ )**
మహా ముత్తారం మండల కేంద్రంలో కాటారం బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి భానోతు జగన్ నాయక్ సోమవారం మరణించగా మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ బానోతు జగన్ నాయక్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా కాటారం మండలం దామరకుంట గ్రామంలో బాసాని తిరుపతి కుమార్తె స్నేహిత ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ యువ నాయకులు జక్కు రాకేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణపై ప్రత్యేక నిఘా



**కోదాడ టౌన్, జనవరి 29( నినాదం న్యూస్):** గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టంగా కట్టడి చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కోరారు సోమవారం గంజాయి రవాణా,, వినియోగం నియంత్రణ చర్యల్లో భాగంగా కోదాడ డి.ఎస్.పి కార్యాలయం నందు డివిజన్ స్థాయి సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో సమావేశం నిర్వహించడం జరిగినది. డివిజన్ పరిధిలో వివిధ పోలీసు స్టేషన్ ల పరిధిలో నమోదైన గంజాయి కేసుల పై సమీక్ష చేసి గంజా కేసుల దర్యాప్తులో ప్రణాళిక పాటించాలని, అన్ని విషయాలను రికార్డ్ నందు నమోదు చేయాలి, నిందితుల గుర్తింపు రికార్డ్ చేయాలని సూచించారు, కేసుల దర్యాప్తులో పాటించాల్సిన మెళకువల పై సలహాలు, సూచనలు అందించారు. గంజాయి రవాణా, సరఫరా ను కట్టిడి చేయాలి, నిఘా పెంచండి అని ఆదేశించారు. గంజాయి వినియోగదారులను గుర్తించి వారిలో పరివర్తనకు చర్యలు తీసుకోవాలి, ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరినారు. గంజాయి నిర్మూలనలో నిఘా లోపం లేకుండా పటిష్టంగా పని చేయాలని సూచించారుయువత వ్యసనాలకు దూరంగా ఉండాలి, గంజాయి నిర్మూలనలో యువత పోలీసు వారికి సహకరించాలి. గంజాయి సమాచారాన్ని పోలీసు వారికి అందించాలి. గంజాయి, డ్రగ్స్ వినియోగించి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు. అనుకోకుండా మార్పు వచ్చే పిల్లలు, విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దృష్టి ఉంచి అలాంటి వారిని మంచి మార్గంలో నడిపించాలి అని ఎస్పి కోరినారు. గంజాయి వినియోగించే వారిలో మార్పు రావాలి, పరివర్తన రావాలి, వ్యసనాలకు దూరంగా ఉండాలి, గంజాయి, డ్రగ్స్ ను మానుకోవాలి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని యువతను కోరినారు. ఈ సమావేశం నందు కోదాడ టౌన్ సీఐ రాము, వీరరాఘవులు, రామకృష్ణా రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీలకు పురస్కారాలు

**• ఆర్టీఐ ఆధ్వర్యంలో పంపిణీ**

**కాటారం జనవరి 29 నినాదం న్యూస్ :** భూపాలపల్లి జిల్లా స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీలకు సమాచార హక్కుచట్టం రక్షణ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందజేసినట్లుగా ఆర్టీఐ కమిటీ తెలిపింది.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సంపూర్ణంగా చేపట్టిన మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి, మినాజీపేట గ్రామపంచాయతీలు ఎంపికయినట్లుగా, ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకయేశ్వర్లు గౌడ్ ఆదేశాల మేరకు ఉత్తమ పురస్కారాలకు ఆయా గ్రామాల సర్పంచ్ లు దూలం మల్లయ్య గౌడ్, ముత్యాల రాజు యాదవ్ లకు సోమవారం ఆర్టీఐ కాటారం కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ మల్హార్ మండల కార్యదర్శి బండి సుధాకర్ లు పురస్కారాలు అందజేసి సర్పంచ్,



కార్యదర్శిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు పల్లి కార్యదర్శి పాగే లక్ష్మీ, ప్రజలు పాల్గొన్నారు.

## నర్సరీలను సందర్శించిన ఎంపీడీవో

**కాటారం జనవరి 29 నినాదం న్యూస్ :** కాటారం మండలంలో మేడిపల్లి, మద్దులపల్లి,ధన్వాడ, ఒడిపిలవంచ,వీరాపూర్ గ్రామపంచాయతీలో నర్సరీలను సందర్శించి పలు సూచనలు చేసిన స్థానిక ఎంపీడీవో శంకర్ నాయక్ ఈ సంవత్సరానికి అన్ని గ్రామ పంచాయతీలలో నర్సరీలను ఏర్పాటు చేశారు వాటిలో పాలిథిన్ బ్యాగులను మట్టి, ఎరువుతో నింపడం మరియు వాచర్ల సహాయంతో ఒక రోజుకు రెండుసార్లు నీటిని పట్టించాలని, విత్తనాలు తెప్పించి నాటించాలని అలాగే షేడ్ నెట్ లను కూడా ఏర్పాటు చేసుకొని మొక్కల ఎక్కువ మొత్తం మొలకెత్తేలా మరియు వాటి పెరుగుదల ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీఓ ఒడిపిలవంచ సర్పంచి పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## గుండె పోటుతో బిఆర్ఎస్ నాయకుడు మృతి

**కాటారం జనవరి 29 నినాదం న్యూస్**
మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బానోత్ జగన్ నాయక్ గుండె పోటుతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు కుటుంభం సభ్యులు తెలిపిన వివరాల మేరకు తెల్లవారుజామున గుండె పోటు రావడంతో ఆర్ఎంపీ వద్దకు వెళ్లడంతో అప్పటికే మృతి చెంది నట్లు తెలిపారు కుటుంబ సభ్యుల రోదనలు మిన్నునంటాయి మృతినికి ఇద్దరు పిల్లలు ఉన్నారు మృతి కుటుంబాన్ని మంథని బిఆర్ఎస్ ఇంచార్జి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు అనంతరం అంతిమ యాత్ర లో పాల్గొన్నారు.

